మనస్సులో సరివివరణాత్మక దారి అలవరిక ప్రకారంగా అనుభవం వెలుబడి వుంటే నోటి పదజాలాలు వివరణంగా ఎలా వెలుబడును?అదే దారి సరివివరణంగా లేకపోతే మనస్సులోనే ఎలా ఆగిపోయి నోటిమాటల్లో సరిగ్గా వెల్లడికాదు?

కాలక్రమం యందు కోణపులోతు అలవరికతో కూడుకోబడిన దారుల యందు జీవస్థితి యొక్క ప్రామాణికము కోణపులోతు వివరణకు తగ్గట్టుగా కదులుటలో అదే తీగ అల్లికను శిరస్సు యొక్క మధ్యమములోని అంతర్వాణి తీగను విడుదల చేసి కణకదలిక సారాంసయుతతీగలోని వివరణకు తగ్గట్టుగా జీవప్రమాణికము ఎలా కదిలివుంటే అదే విధముగా తీగను అల్లికవేసి ఆ తీగకు ఒకరకమైన శబ్దాన్ని కూర్చి నోటి యొక్క పదశబ్దాలుగా వెలువరింపచేయును.కావున కోణపులోతు వివరణకు తగ్గట్టుగా జీవప్రామాణికము కదిలి జీవించిన యొక్క తనంలో పూర్తి అనుభవము వెలువడక పోతే అంతర్వాణి జీవం ఏమేర కదులుతుందో ఆ మేర వరకు మాత్రమే తీగ అల్లికలు వేసి శబ్దాన్ని గూర్చి నోటి పదశబ్దాలుగా వెలువరింపబడును.ఒకవేళ ఆ కోణపులోతు వివరణకు తగ్గట్టుగా జీవప్రమాణికమునకు అనుభవము వెలువడక అటుఇటు ఊగిసలాడుతున్నట్లైతే అంతర్వాణి ఆ తీగల అల్లికల నడకలను తడబడుతున్నట్లు సరిగ్గా పదస్పష్టతతో వెలువరింపబడినట్లు నోట్లో నుంచి వెలుబడును.కావున ఆ మనస్సులోనే దారి స్థిరస్థితితో కూడుకోబడిన వివరణ పరనడుమున కడులుతే అవి అనుభవముతో కూడుకోబడిన తీగల అల్లికలుగా అంతర్వాణిని కూర్చి శబ్ద స్పష్టతను వెలువరించుటలో అవి అనుభవమైన మాటలు అని తేలును.కావున కణకదలిక సారాంసయుతతీగ అల్లికలోని వివరణయే నోటి పదజాల అల్లికలు.